రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 268 శనివారం 11-10-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-


## హైడ్రా ఎంట్రీతో అక్రమార్కులు పరార్



**-రూ. 750 కోట్ల విలువైన భూమి స్వాధీనం**


**-5 ఎకరాల స్థలాన్ని కబ్జా చేసిన పార్థసారథి అనే వ్యక్తి**

**-స్థలాన్ని స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ వేసిన హైడ్రా**

హైదరాబాద్‌లో మరోసారి కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుంది హైడ్రా. బంజారాహిల్స్‌లో షేక్‌పేటలో ఈ 750 కోట్ల రూపాయల విలువైన స్థలాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగించింది. మొన్నటి వరకు అక్రమ నిర్మాణాలపై దృష్టి పెట్టిన హైడ్రా

2లో

## ముంబై తరహాలో విశాఖ అభివృద్ధి




### ఏపీ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలు

ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం సచివాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్రంలో అతిపెద్ద విదేశీ పెట్టుబడి గూగుల్ డాటా సెంటర్ తో సహా రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలపింది. విశాఖపట్నంలో రైడెన్ ఇన్ఫోటెక్ మెగా డేటా సెంటర్, అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులు, ఉద్యోగుల డీఏ పెంపు వంటి కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశంలో మొత్తం 26 ప్రాజెక్టులకు ఆమోదం ఇచ్చారు. సమావేశం తర్వాత మంత్రి పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు. సమావేశంలో అతి పెద్ద నిర్ణయం విశాఖపట్నంలో

మిగతా 2లో

# రాజకీయ హాట్‌స్పాట్‌గా జూబ్లీహిల్స్

## -ప్రధాన పార్టీల్లో ఎవరి బలం ఎంత.?




హైదరాబాద్ తెలంగాణ రాజధాని విశ్వనగరం హైదరాబాద్‌లోని కీలకమైన జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నిక రాజకీయంగా హాట్‌స్పాట్‌గా మారింది. సిట్టింగ్ సీటు నిలబెట్టుకోవాలని బీఆర్‌ఎస్ ప్రయత్నిస్తోంది. తన ఖాతాలో వేసుకోవాలని అధికార కాంగ్రెస్ తహతహలాడుతోంది. రాజాసింగ్ పార్టీని వీడిన నేపథ్యంలో జూబ్లీ హిల్స్‌లో కాషాయ జెండ ఎగరేసి తెలంగాణలో బీజేపీ బలంగా ఉందని నిరూపించాలని కమలనాథులు ఉబలాటపడుతున్నారు. గెలుపు కోసం సర్వం సిద్ధం చేసుకున్నారు. వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నారు. రాబోయే నవంబర్ 11 పోలింగ్‌తో ఈ పోరు ఒకే నియోజకవర్గం వరకే కాక, నగర రాజకీయ సమీకరణాలపై కూడా ప్రభావం చూపనుంది.

**సిట్టింగ్ సీటును కాపాడుకునేలా..**

మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానాన్ని దక్కించుకోవటానికి బీఆర్‌ఎస్ ఆయన భార్య సునీతను బరిలోకి దింపింది. కుటుంబ వారసత్వం, సానుభూతి ఓట్లు బలంగా ఉన్నప్పటికీ అనుభవలేమి, ప్రతిపక్ష రాజకీయాల్లో ఆడ్వాంటేజ్ సృష్టించుకోవడం వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. పార్టీ అగ్రనేతల మద్దతుతో ఈ సీటు నిలబెట్టుకోవడం బీఆర్‌ఎస్‌కు ప్రాణాధారమవుతుంది.

**అధికార బలం.. స్థానిక సమీకరణ..**

ఇక అధికార కాంగ్రెస్ అధికార బలంతోపాటు బీసీ కమ్యూనిటీకి చెందిన స్థానిక నేత నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ఎంపికచేసింది. స్థానిక అనుబంధాలను సద్వినియోగం చేసుకునే వ్యూహం ఎంచుకుంది. ఆయన తండ్రి శ్రీశైలం యాదవ్‌కు ఉన్న పాత రాజకీయ బలం కూడా అదనపు మద్దతు ఇవ్వవచ్చు. అయితే పాత కాంగ్రెస్ వర్గాలు, పీజేఆర్ అభిమానులు ఇప్పుడు ఎటు మళ్లుతారన్నది కీలకం.

**అభ్యర్థి వేటలో బీజేపీ..**

ఇక 2023 ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీ చేసిన దీపక్‌రెడ్డికి మరో ఛాన్స్ ఇవ్వాలా లేక కొత్త అభ్యర్థిని ఎంపిక చేయాలా అనే విషయంలో బీజేపీ ఉంది. ఈ ప్రాంతంలో ఆంధ్రా సెటిలర్ల సంఖ్య ఎక్కువగా ఉండటం, ఏపీ టీడీపీతో వివాదరహిత సంబంధాలు ఉండటం బీజేపీకి బలాన్నిస్తుందని భావిస్తున్నారు. అయితే సుమారు 1.4 లక్షల మైనారిటీ ఓటర్ల ప్రాధాన్యం, వారి ఓటు విభజన లేదా సమీకరణ బీజేపీ గెలుపు సమీకరణాన్ని ప్రభావితం చేసే అంశం.

**ఫలితంపై ప్రభావం చూపే కీలక అంశాలు**

- మైనారిటీ ఓటు ఎటు ఒక్కటవుతుందో
- సానుభూతి తరహా ఓటు ఎంతవరకు బీఆర్‌ఎస్‌కు ఉపయోగపడుతుందో
- స్థానిక బీసీ అభ్యర్థి ప్రభావం కాగ్రెస్‌కు ఎంత బలాన్నిస్తుందో
- బీజేపీ టికెట్ ఎంపిక, ఆంధ్రా సెటిలర్ మరియు హిందూ ఓటు బేస్ సమీకరణ

**గత ఎన్నికల ఫలితాలు ఇలా..**

2023 ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ (బీఆర్‌ఎస్) 80,549 ఓట్లు గెలిచి, కాంగ్రెస్ అభ్యర్థి మోహమ్మద్ అజరుద్దీన్ 64,212 ఓట్లు

మిగతా 2లో



## పాకిస్తాన్ కు షాక్ ఇచ్చిన భారత్

### తాలిబన్లతో కీలక భేటీ

న్యూఢిల్లీ అఫ్గనిస్థాన్‌తో పూర్తి దౌత్య సంబంధాలను భారత్ పునరుద్ధరించింది. కాబూల్‌లో ఉన్న తన 'టెక్నికల్ మిషన్'ను 'పూర్తిస్థాయి రాయబార కార్యాలయం'గా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ శుక్రవారం ఉదయం వెల్లడించారు న్యూఢిల్లీలో తాలిబన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాకీతో భేటీ అనంతరం ఈ ప్రకటన చేశారు. ఆగస్టు 2021లో అప్పటి అష్రఫ్ ఘనీ నాయకత్వంలోని అప్పటి అఫ్గన్ ప్రభుత్వం, తాలిబన్ల మధ్య జరిగిన ఘర్షణల సమయంలో కాబూల్‌లోని రాయబార కార్యాలయ కార్యకలాపాల స్థాయిని తగ్గించి, అక్కడ పలు చిన్న నగరాల్లో ఉన్న భారత

మిగతా 2లో




## వచ్చేస్తోంది.. బుల్లెట్

గంటకు 320 కి. మీ. వేగంతో ప్రయాణం

2లో



## జైళ్లలోని ఖైదీలకు ఓటు హక్కుపై విచారణ

-కేంద్రానికి, ఈసీకి సుప్రీంకోర్టు నోటీసులు

2



## లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులు

పోలీసులు ఇచ్చిన పిలుపుతో లొంగిపోయారన్న డీజీపీ

## నారా నారాజ్

-మంత్రుల వైఖరిపట్ల లోకేష్ సీరియస్



2లో

## హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు

-హైటెక్స్‌లో జరిగిన నరేడ్కో ప్రాపర్టీ షోను ప్రారంభించిన భట్టి

-హైదరాబాద్ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్న భట్టి

-ఎలక్ట్రిక్ వాహనాలకు మినహాయింపు కల్పించినట్లు వెల్లడి



2లో

## జూబ్లీహిల్స్ గెలిచి ప్రధానికి గిఫ్ట్ ఇవ్వాలి



2

దిన పత్రిక తొలి సమయం



# రాజకీయ హాట్‌స్పాట్‌గా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక

పొందారు. బీజేపీ దీపక్ రెడ్డి 25,866 ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. ఈ నియోజకవర్గంలో సుమారు 3.85 లక్షల మంది ఓటర్లు ఉండగా, మైనారిటీల సంఖ్య 1.20 లక్షలకి పైగా ఉంది. ఈ మైనారిటీ ఓటర్లు ఏ పార్టీకి వస్తే ఫలితం ఆ ఆర్టీకే అనుకూలంగా ఉంటుంది.

**వ్యూహాలు, సవాళ్లు**

%-% బీఆర్ఎస్ సునీత ఆధారంగా సానుభూతి ఓట్లు ఆశించగా, అనుభవ లేమితో కూడిన సవాళ్లు ఎదుర్కొంటోంది

%-% కాంగ్రెస్ నవీన్ యాదవ్ స్థానిక ఉద్యమానికి బలం ఇచ్చే ప్రయత్నంలో ఉంది

%-% బీజేపీ అభ్యర్థి ఎంపిక వేగంగా చేయకపోవడం, మైనారిటీ ఓట్ల విభజన సమస్యలు తదితర అంశాలు దృష్టిలో ఉన్నాయి.

# పాకిస్తాన్ కు షాక్ ఇచ్చిన భారత్

కాన్సులేట్లను కేంద్రం మూసివేసింది. అలాగే, భారత దౌత్య సిబ్బందిని ఆర్మీకి చెందిన సీ-17 విమానాల్లో 20221 ఆగస్టు 15, 16 తేదీల్లో హుటాహుటిన స్వదేశానికి తీసుకొచ్చింది. కాగా, ఈ ఏడాది జనవరిలో దుబాయ్‌లో భారత్, తాలిబన్ ప్రతినిధుల మధ్య చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. అఫ్గన్ను తాలిబన్లు తిరిగి హస్తగతం చేసుకున్న 10 నెలల తర్వాత కాబూల్‌లో దౌత్య కార్యకలాపాలను భారత్ పునరుద్ధరించింది. అప్పటి నుంచి కేవలం టెక్నికల్ బృందంతో రాయబార కార్యాలయం నడిపిస్తోంది. తాలిబాన్ ప్రభుత్వం ఆ సమయంలో భారత అధికారులు కాబూల్‌కు వస్తే వారికి తగిన భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన తర్వాతే ఢిల్లీ ఈ నిర్ణయం తీసుకుంది.

అయితే, ఇటీవల కొన్నాళ్లుగా అఫ్గన్‌లోని తాలిబన్ ప్రభుత్వం, న్యూఢిల్లీ మధ్య సంబంధాలు మెరుగుపడ్డాయి. ఇదే అంశాన్ని అఫ్గన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తఖీ తన ప్రకటనలో హైలైట్ చేశారు. భారత్‌పై ఉగ్రదాడులకు తమ భూభాగాన్ని ఉపయోగించుకోడానికి తాలిబన్లు ఏమాత్రం అనుమతించబోరని ఆయన ఉద్ఘాటించారు. ముత్తఖీ చేసిన ఈ వ్యాఖ్యలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది ఎందుకంటే అఫ్గన్ మద్దతున్న ఉగ్రవాదులు తమ భూభాగంపై దాడి చేస్తున్నారని ఆరోపిస్తూ సరిహద్దుల్లో పాకిస్థాన్ సైనిక చర్యలకు పాల్పడుతోంది. ఈ ఏడాది జనవరిలో ప్లాక్ జరిపిన దాడిలో చిన్నారులు, మహిళలు సహా 45 మంది ప్రాణాలు కోల్పోయారు. పాకిస్థాన్ మద్దతులో భారత్‌పై దాడిచేసే ఉగ్రవాద సమూహాలు, ఉగ్రవాదులకు ఉగ్రవాదాన్ని సహించదని ముత్తఖీ స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం నేపథ్యంలో ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని తాలిబన్లు ఖండించడం కూడా గొప్ప పరిణామం. జైశంకర్‌తో భేటీ అనంతరం కూడా భారత్‌పై ప్రశంసలు కురిపించారు. ఆగస్టు 31న సంభవించిన భూకంపం తర్వాత భారత్ తమకు అందజేసిన తక్షణ సాయం అందించిన విధానాన్ని ముత్తఖీ గుర్తుచేసుకున్నారు. ఈ భూకంపంలో 2 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోగా వేలాది మంది గాయపడ్డారు. ఈ భూకంపంలో 5 వేలకుపైగా నివాసాలు ధ్వంసమయ్యాయి.

# వచ్చేస్తోంది.. బుల్లెట్ బండి

న్యూఢిల్లీ బుల్లెట్ ట్రైన్ భారతీయుల ఏళ్లనాటి కల. ఎప్పటినుంచో ఈ అత్యాధునిక రైలు కోసం యావత్ భారతావని ఎదురుచూస్తోంది. తాజాగా బుల్లెట్ ట్రైన్ సేవలపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. బుల్లెట్ ట్రైన్ సేవలు భారత్ లో 2027 ఆగస్టు నాటికి ప్రారంభం కానున్నాయని స్పష్టం చేశారు. భారత్ లో బుల్లెట్ ట్రైన్ సేవల కోసం జపాన్ తో మన దేశం ఒప్పందం కుదుర్చుకున్న విషయం తెలిసిందే. బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ కింద ముంబై- అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ ను నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగా గంటకు 320 కి. మీ వేగంతో బుల్లెట్ ట్రైన్ ప్రయాణించనుంది. ఈ రైలు ముంబై-అహ్మదాబాద్ మధ్య 508 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. అయితే తాజాగా ఈ ప్రాజెక్ట్ పురోగతిపై రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ ఈ రైలు సర్వీసులు 2027 ఆగస్టు నాటికి ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు.

ఇటీవల రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్, జపాన్ కు చెందిన ల్యాండ్, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మంత్రి హిరోమసా నకానో కలిసి బుల్లెట్ రైలు ప్రాజెక్ట్ లో భాగంగా సూరత్, ముంబైలోని సైట్లను పరిశీలించారు. మెహసానాలోని గణపత్ యూనివర్సిటీ లో జరిగిన సమావేశంలో అశ్విని వైష్ణవ్ కీలక ప్రకటన చేశారు. " బుల్లెట్ రైలు సేవలు దేశంలో ఎలా స్పీడుగా ముందుకు సాగుతున్నాయో మీకు తెలిసిందే. గుజరాత్ లో వేగంగా పనులు జరుగుతున్నాయి. వైర్ డక్ట్స్ పూర్తయ్యాయి. గిర్డర్స్ ను అమర్చాం. ట్రాక్స్, ఎలక్ట్రిక్ వైరింగ్ పనులు జరుగుతున్నాయి. ఇటీవల జపాన్ మంత్రి నకానో గుజరాత్ లో పర్యటించి బుల్లెట్ ట్రైన్ పనులను సమీక్షించారు. 2027 ఆగస్టు నాటికి తొలి బుల్లెట్ రైలును పరుగులు పెట్టించాలని టార్గెట్ పెట్టుకున్నాం" అని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ స్పష్టం చేశారు.

ముంబై- అహ్మదాబాద్ హై-స్పీడ్ రైల్ కారిడార్ ఒప్పందం భారత్- జపాన్ మధ్య జరిగిన విషయం తెలిసిందే. 508 కి. మీ. దూరంలో 12 స్టేషన్లు ఉన్నాయి. అవి ముంబై(బంద్రా కుర్లా కాంప్లెక్స్), థానే, విరార్, బయోసార్, వాపి, బిలిమోర, సూరత్, భరుచ్, వడోదరా, ఆనంద్/ నడియాద్, అహ్మదాబాద్, సబర్మతి ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ శంకుస్థాపన 2017 అహ్మదాబాద్ లోని సబర్మతి స్టేషన్ లో ప్రధాని నరేంద్రమోదీ చేతులమీదుగా జరిగింది. ఈ ప్రాజెక్ట్ వ్యయం రూ. 1.1 లక్షల కోట్లుగా ఉంది. ఇప్పటికే దాదాపు 323 కిలోమీటర్ల మేర పనులు పూర్తయినట్లు సమాచారం. 17 నదీ బ్రిడ్జ్ లను నిర్మించినట్లు తెలుస్తోంది. బుల్లెట్ ట్రైన్ రాకతో భారతీయులకు ప్రయాణ సమయం మరింత ఆదా కానుంది.

# జైళ్లలోని ఖైదీలకు ఓటు హక్కుపై విచారణ

న్యూఢిల్లీ

దేశవ్యాప్తంగా జైళ్లలో ఉన్న విచారణ ఖైదీలు, శిక్ష ఖరారు కాని సుమారు 4.5 లక్షల మందికి ఓటు హక్కును నిరాకరించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్)పై విచారణకు సుప్రీంకోర్టు అంగీకరించింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని కేంద్ర ప్రభుత్వం, భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) శుక్రవారం నోటీసులు జారీ చేసింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ ద్వారా దాఖలైన ఈ పిటిషన్‌లో, ప్రజాప్రాతినిధ్య చట్టం (ఆర్పీఏ), 1951లోని సెక్షన్ 62(5) కింద ఖైదీలపై విధిస్తున్న నిషేధం రాజ్యాంగ హామీలకు, అంతర్జాతీయ ఒప్పందాలకు విరుద్ధంగా ఉందని వాదించారు. ఓటర్ల జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరికీ రాజ్యాంగం ప్రకారం ఓటు హక్కు ఉంటుందని, కేవలం నివాసం లేకపోవడం, మతిస్థిమితం కోల్పోవడం లేదా ఎన్నికల సంబంధిత నేరాలకు పాల్పడటం వంటి కారణాలతో మాత్రమే ఆ హక్కును నిరాకరించాలని పిటిషనర్లు పేర్కొన్నారు. వాస్తవానికి శాసనసభ్యులకు వర్తించాల్సిన ఈ నిబంధనను, జైల్లో ఉన్న సాధారణ ఓటర్లందరికీ వర్తింపజేయడం చట్టవిరుద్ధమని వాదించారు.

ఈ నిషేధం వల్ల న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం తగ్గుతుందని, ఇది ఏకపక్షంగా ఉందని పిటిషన్‌లో ఆవేదన వ్యక్తం చేశారు. "భారత్‌లోని జైళ్లలో 75 శాతానికి పైగా విచారణ ఖైదీలే ఉన్నారు. వారిలో 80 నుంచి 90 శాతం మంది చివరికి నిర్దోషులుగా విడుదలవుతున్నారు. అయినా దశాబ్దాల పాటు వారు తమ ఓటు హక్కును కోల్పోతున్నారు" అని తెలిపారు. "జైల్లో ఉంటూ ఎన్నికల్లో పోటీ చేయడానికి అనుమతిస్తున్నప్పుడు, నేరం ఇంకా రుజువుకాని సాధారణ పౌరులకు ఓటు వేసే హక్కును ఎలా నిరాకరిస్తారు?" అని పిటిషనర్లు ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 1,350 జైళ్లలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదా పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అమలు చేయడం ద్వారా ఖైదీల ఓటు హక్కును సులభంగా కల్పించవచ్చని సూచించారు. అనేక దేశాల్లో ఇలాంటి సంపూర్ణ నిషేధం లేదని, పాకిస్థాన్‌లో సైతం విచారణ ఖైదీలకు ఓటు హక్కు ఉందని పిటిషన్‌లో ఉదహరించారు.

# ముంబై తరహాలో విశాఖ అభివృద్ధి

రైడెన్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ చేత ఏర్పాటు చేసే హైపర్‌స్కేల్ డేటా సెంటర్‌కు ఆమోదం. ఈ ప్రాజెక్టుకు రూ.87,520 కోట్ల పెట్టుబడి పెడతారు. ఇది భారతదేశంలో అతిపెద్ద ఎఫ్‌డీఐలలో ఒకటిగా నిలుస్తుంది. ఈ డేటా సెంటర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్, డేటా అనలిటిక్స్ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా మారుతుంది. దీని ద్వారా 67,218 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అంచనా. "వైజాగ్‌ను 'ఏఐ సిటీ'గా తయారు చేయడమే లక్ష్యం" అని ప్రభుత్వం చెబుతోంది. మరో 26 ప్రాజెక్టులకు మొత్తం రూ.27,304 కోట్ల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చారు. ఇవి ఐటీ, మాన్యుఫాక్చరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో ఉంటాయి.

రాజధాని అమరావతి అభివృద్ధికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కృష్ణా నది ఒడ్డున ఏర్పాటు చేసే అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్‌లో గవర్నర్ రాజ్‌భవన్ నిర్మాణానికి రూ.212 కోట్లు కేటాయించారు. అలాగే, క్యాపిటల్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సీఆర్‌డీఏ)కు మరో రూ.14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోదం. ఇందులో 25% (సుమారు రూ.3,706 కోట్లు) మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్‌లలో భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థల నిర్మాణానికి ఉపయోగిస్తారు. ఈ ప్రాజెక్టులు 1.5 లక్షల మంది ప్రజలకు ప్రయోజనం చేకూర్చుతాయి. క్యాపిటల్ ఏరియాలో నాలుగు కొత్త కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి ఆమోదం ఇచ్చారు. ఇవి గ్రీన్-సర్టిఫైడ్ భవనాలుగా ఉంటాయి. అమరావతి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్‌కు సీఆర్‌డీఏనే ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీగా నియమించారు. ఇది రాజధానిని టెక్నాలజీ హబ్‌గా మార్చడంలో ముఖ్యమైనది.

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ)ను 4% పెంచేందుకు చర్చించారు. దీపావళి ముందు ఈ ప్రయోజనం అందించాలని నిర్ణయించారు. 'హ్యాపీ నెస్ట్' , 'ఏపీ ఎన్ఆర్‌టీ' ప్రాజెక్టులకు బిల్డింగ్ పర్మిషన్ ఫీజులను మాఫీ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. వివిధ సంస్థలకు భూముల కేటాయింపులకు ఆమోదం. ఇందులో ఐటీ, ఎడ్యుకేషన్ రంగాలకు ప్రాధాన్యత. హోటల్స్, పర్యాటక రంగంలో పలు ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. ఆర్టీసీ బస్సులన్నింటినీ వచ్చే మూడేళ్లలో ఎలక్ట్రిక్ గా మార్చాలని వచ్చిన ప్రతిపాదనను కేబినెట్ ఆమోదం తెలిపింది.

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు మార్గం సుగమం అయింది. నోటిఫికేషన్ విడుదలపై స్టే ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించింది. ఈ క్రమంలో షెడ్యూల్ ప్రకారం నేడు యథావిధిగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానుంది. నేడు నామినేషన్ల ప్రక్రియ కూడా ప్రారంభం కానుంది. నేడు ఉదయం 10.30 గంటల నుంచి నామినేషన్‌లు స్వీకరించనున్నారు. తెలంగాణ ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం

# హైడ్రా ఎంట్రీతో అక్రమార్కులు పరార్

ఇప్పుడు కబ్జాకు గురైన భూములపై ఫోకస్ చేసింది. ఓవైపు చెరువుల పునరుద్ధరణ, మరోవైపు కబ్జాభూముల స్వాధీనంతో ప్రజలన ప్రశంసలు అందుకుంటోంది. బంజారాహిల్స్‌లో కబ్జాకు గురైన స్థలంలో ఉన్న ఆక్రమణలను హైడ్రా తొలగించింది. అక్రమార్కుల చెరలో ఉన్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. దాదాపు రూ.750 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. షేక్‌పేట మండలం బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 10లోని స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి షెడ్‌లు వేసుకున్నారు. వాటిని తలగించింది హైడ్రా. ఇప్పుడు స్వాధీనం చేసుకున్న 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో జలమండలికి 1.20 ఎకరాలను గతంలోనే ప్రభుత్వం కేటాయించింది. 1.20 ఎకరాలతోపాటు మొత్తం 5 ఎకరాల భూమి తనదంటూ పార్థసారథి అనే వ్యక్తి కోర్టుకెళ్లాడు. చుట్టూ ఫెన్సింగ్ వేసి బౌన్సర్లతోపాటు వేటకుక్కలను కాపలాగా పెట్టారు. కోర్టులో వివాదం ఉంటుండగా మొత్తం 5 ఎకరాల భూమిని తన ఆధీనంలోకి తీసుకొని అందులో షెడ్డులు నిర్మించుకొని పహరా పెట్టారు. ప్రభుత్వ భూమిలోనే అడ్డా వేసుకొని మద్యం సేవించి భయభ్రాంతులకు గురి చేస్తున్నట్టు హైడ్రాకు ఫిర్యాదులు వచ్చాయి. అనేక నివాస ప్రాంతాలకు తాగునీరు అందించేందుకు వాటర్ రిజర్వాయర్ నిర్మించాలని జలమండలి ప్రయత్నాలను కూడా పార్థసారథి అడ్డుకున్నారు. ఇన్ని విధాలుగా ఇబ్బంది పెడుతున్న పార్థసారథి, కబ్జాకు గురైన భూమి గురించి హైడ్రాకు ఫిర్యాదు చేసిన జలమండలి, రెవెన్యూ అధికారులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా కబ్జాదారులను పరుగులు పెట్టించింది. అక్కడ ఆక్రమణలు తొలగించి భూమిని అధికారులకు అప్పగించింది.

ఫేక్ సర్వే నంబర్ (403/52)తో ప్రభుత్వ భూమి కొట్టేసే ప్రయత్నం చేసిన పార్థసారథిపై కేసులు పెట్టింది. పార్థసారథిపై బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో 4 క్రిమినల్‌ను రెవెన్యూ, జలమండలితో పెట్టించింది. వాస్తవానికి 403 సర్వే నంబర్లో ప్రభుత్వ భూమి ఉంటే 403/52 బై నంబర్ వేసి పార్థసారథి ఆక్రమణలకు పాల్పడినట్టు నిర్ధారించింది హైడ్రా. ఆన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్‌తో 5 ఎకరాల ప్రభుత్వ భూమి తనదంటూ పార్థసారథి క్లెయిమ్ చేస్తున్నట్టు నిర్ధారించుకుంది. షేక్పేట రెవెన్యూ అధికారుల లేఖ మేరకు భారీ బందోబస్తు మధ్య ఆక్రమణల తొలగించింది. పార్థసారథి వేసిన ఫెన్సింగ్‌తో పాటు లోపల ఉన్న షెడ్డులను తొక్కిపెట్టి పూడ్చేసింది. 5 ఎకరాల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బోర్డులను ఏర్పాటు చేసింది.

# లొంగిపోయిన ముగ్గురు మావోయిస్టులు

హైదరాబాద్ తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ముగ్గురు కీలక మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టులతో వచ్చిన సైద్ధాంతిక విభేదాల కారణంగా, పోలీసులు ఇచ్చిన పిలుపు మేరకు వారు లొంగిపోయినట్లు డీజీపీ మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కుంకటి వెంకటయ్య అలియాస్ వికాస్, మొగిలిచర్ల వెంకట్రాజు అలియాస్ చందు, తోడెం గంగ అలియాస్ సోని మావోయిస్టు పార్టీ నుంచి బయటకు వచ్చి జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నట్లు తెలిపారు. ఈ ముగ్గురూ మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కమిటీ స్థాయి నాయకులని తెలిపారు. సిద్దిపేట జిల్లాకు చెందిన కుంకటి వెంకటయ్య 1990లో పీడబ్ల్యూడీ ఏర్పాటు చేసిన రైతు కూలీ సభలకు హాజరై, ఆ తర్వాత అజ్ఞాతంలోకి వెళ్లినట్లు చెప్పారు. పీడబ్ల్యూడీ కమాండర్ బాలన్న ఆధ్వర్యంలో దళంలో చేరారని, 35 ఏళ్లలో వివిధ హోదాల్లో పనిచేశారని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చిన పిలుపు మేరకు జనజీవన స్రవంతిలో కలవాలనుకున్నట్లు డీజీపీ చెప్పారు. హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామానికి చెందిన వెంకట్రాజు 11 ఏళ్ళ వయస్సులో విప్లవ గీతాలకు ఆకర్షితుడై మావోయిస్టు ఉద్యమంలో చేరాడని డీజీపీ వెల్లడించారు. 1993లో నర్సంపేట దళంలో చేరి, వివిధ హోదాల్లో పని చేసినట్లు చెప్పారు. ఇప్పుడు తన భార్య గంగతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసేందుకు పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు చెప్పారు. ఇటీవలి కాలంలో 403 మంది మావోయిస్టులు లొంగిపోయారని డీజీపీ వెల్లడించారు.

# నారా నారాజ్

## మంత్రుల వైఖరిపట్ల లోకేష్ సీరియస్

అమరావతి మంత్రి వర్గ సమావేశం ముగిసిన తర్వాత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంత్రులకు క్లాస్ పీకినట్లు తెలుస్తుంది. మంత్రులు పట్టీపట్టనట్లు వ్యవహరంచడం పట్ల లోకేశ్ ఒకింత అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. చంద్రబాబు నాయుడు మంత్రి వర్గ సమావేశం అయిన వెంటనే హడావిడిగా నెల్లూరు జిల్లా పర్యటనకు వెళ్లారు. అయితే లోకేశ్ మాత్రం టీడీపీకి చెందిన మంత్రుల ఉదాసీన వైఖరిపట్ల సీరియస్ అయినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా తంబళ్లపల్లి నియోజకవర్గంలోని ములకలచెరువు కల్తీ మద్యం కేసులో ప్రభుత్వం నిందితులందరినీ అరెస్ట్ చేసినప్పటికీ ప్రతిపక్ష వైసీపీ పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రులు తగిన రీతిలో ఖండించలేకపోయారని లోకశ్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది.

**కల్తీ మద్యం విషయంలో..**

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అంతటా కల్తీ మద్యం సరఫరా అయినట్లు సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నప్పటికీ మంత్రులు సరైన రీతిలో స్పందించలేదని ఆయన అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. ఎవరి శాఖకు సంబంధించిన వ్యవహారాన్ని వారు ఖండిస్తారనుకోవడం పొరపాటని, మంత్రులు తమ జిల్లాలకు వెళ్లి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జరుగుతున్న దుష్ప్రచారాన్ని వెల్లడించి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేసినట్లు చెబుతున్నారు. జిల్లాలకు వెళ్లినా తమకు సంబంధం లేదని వ్యవహరించడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశముందని కూడా మంత్రులను ల్లోకేశ్ హెచ్చరించినట్లు తెలిసింది. ప్రతిదీ స్క్రిప్ట్ ప్రకారం వెళ్లాలంటే ఎలా? కొందరు మంత్రులను నిలదీసినట్లు సమాచారం.

**అన్ని రకాల చర్యలు తీసుకున్నా..**

కల్తీ మద్యం కేసులో ఉన్నది తెలుగుదేశం పార్టీ వాళ్లని తెలిసి వెంటనే వారిని పార్టీ నుంచి సస్పెండ్ చేశామని, అదే సమయంలో తమ హయాంలోనే ఈ కల్తీ మద్యం బయట పడిన విషయాన్ని సమర్థవంతంగా ప్రజలకు తెలియజెప్పడంలో మంత్రులు ఫెయిల్యూర్ స్పష్టంగా కనిపిస్తుందని నారా లోకేశ్ అన్నట్లు తెలిసింది. తమకు ఎందుకులే అని పట్టీపట్టనట్లు ఉంటే ప్రభుత్వానికే కాకుండా, పార్టీకి కూడా చెడ్డపేరు వస్తుందని, ప్రతిపక్ష వైసీపీ దానిని అడ్వాంటేజీగా తీసుకుని జనంలోకి బాగా తీసుకెళ్లగలిగిందని కూడా లోకేశ్ అభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిసింది. చంద్రబాబు ఎన్ని సార్లు హెచ్చరించినా ఇంకా మార్పులు లేకపోతే ఎలా అని కొందరిని నేరుగానే ప్రశ్నించారని చెబుతున్నారు. మొత్తం మీద నారా లోకేశ్ మంత్రుల వ్యవహారశైలిపై నారాజ్ అయినట్లు చెబుతున్నారు. మరొకవైపు చిత్తూరు జిల్లాటీడీపీ నేతలు కూడా స్పందించపోవడంపై నారా లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం.

# హైదరాబాద్ అభివృద్ధికి ఏటా రూ.10 వేల కోట్లు

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలోని రియల్ ఎస్టేట్ ఎదుగుదలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వనరులు, పెట్టుబడి అవకాశాలపై విస్తృత ప్రచారం చేయాల్సిన బాధ్యత నరెడ్కో పై ఉందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోను మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు. గత రెండేళ్లలో దాదాపు రూ. 20 వేల కోట్లకు పైగా నిధులను హైదరాబాద్ అభివృద్ధికి వినియోగించినట్లు ఆయన వెల్లడించారు. భవిష్యత్తులో నగరం అన్ని దిక్కులా అభివృద్ధి చెందేలా సమగ్ర ప్రణాళికలు అమలు చేయనున్నట్లు వివరించారు. హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చేందుకు మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. రాష్ట్రంలోని అన్ని ముఖ్య ప్రాంతాలను కలుపుతూ నిర్మించబోయే రీజినల్ రింగ్ రోడ్డు నగరంలో గ్రామీణ అనుసంధానాన్ని మెరుగుపరుస్తుంది. మెట్రో వ్యవస్థ హైదరాబాద్ చుట్టూ నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో నగరవాసులకు ట్రాఫిక్ నుంచి ఉపశమనం లభించనుంది. వీటితో పాటు మురుగు నీటి శుద్ధి కోసం రూ. 4 వేల కోట్లతో అత్యాధునిక మురుగునీటి శుద్ధి కేంద్రాలు (ఎస్టీపీలు) నిర్మించబోతున్నారు.

హైడ్రా వంటి సంస్థల ద్వారా ప్రభుత్వ స్థలాలు, చెరువుల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. కొంతమందిలో ఈ కఠిన చర్యలు భయం కలిగించినా, ప్రజా ఆస్తులు రక్షించబడుతున్నాయన్న మంచి ఫలితాలు కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. రాయదుర్గంలో ఇటీవల ఎకరా భూమి రూ. 177 కోట్ల ధర పలకడం హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఎంత వేగంగా దూసుకుపోతుందో నిరూపిస్తుందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. నరెడ్కో ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి కేవలం విల్లాలు, హై-రైజ్ భవనాల నిర్మాణం వరకే పరిమితం కాకుండా మధ్య తరగతి, దిగువ మధ్య తరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో గృహాలు నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. సంపద సృష్టికర్తలుగా రియల్టర్లను తమ ప్రభుత్వం గౌరవిస్తుందని పేర్కొంటూ వారి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. చివరగా రియల్ ఎస్టేట్ సంస్థలు తమ సీఎస్ఆర్ నిధులను విద్య, వైద్యం వంటి సామాజిక రంగాలపై అధికంగా ఖర్చు చేయాలని ఆయన ఆదేశించారు. విద్యారంగంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 100 ప్రభుత్వ పాఠశాలలు నిర్మించడంతో పాటు.. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు.

# జూబ్లీహిల్స్ గెలిచి ప్రధానికి గిఫ్ట్ ఇవాల్వాలి

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక షెడ్యూల్ ను ఇటీవల కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో ఈ బై పోల్ పై అందరి ఫోకస్ పడింది. ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీతను ప్రకటించింది. అధికార కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ ను బరిలోకి దించింది. బీసీ సామాజిక వర్గానికే టికెట్ ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మొదటినుంచి చెబుతూ వచ్చింది. అందుకు అనుగుణంగానే నవీన్ యాదవ్ ను బరిలోకి దింపింది. ఇక తాజాగా జూబ్లీహిల్స్ బై పోల్ పై బీజేపీ నేతలు సమావేశం నిర్వహించారు. ఈ మేరకు మూడు పేర్లను ఖరారు చేసి పార్టీ సెంట్రల్ కు పంపించనున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ మీటింగ్ లో కిషన్ రెడ్డి, రామ చందర్ రావు, అభయ్ పాటిల్, చంద్రశేఖర్ తివారీ ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ సీటు గెలిచి ప్రధాని మోదీకి గిఫ్ట్ గా ఇవ్వాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు బీజేపీను ఆశీర్వదించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీజేపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు భాగ్యనగరాన్ని విశ్వనగరంగా మారుస్తామని విషాద నగరంగా మార్చారని దుయ్యబట్టారు. హైదరాబాద్ మహా నగరాన్ని ఎవరూ అభివృద్ధి చేయలేదని.. వానపడితే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. హైదరాబాద్ నగరాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నిర్లక్ష్యం చేశాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కూడా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. జూబ్లీహిల్స్ లో ఓటు హక్కును అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్, కాంగ్రెస్ కు లేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేసిందని బీసీలతో రాజకీయాలు చేసిందని విమర్శించారు. మోదీ కుల గణనతో బీసీలకు న్యాయం జరుగుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు స్పష్టం చేశారు. 2,3 రోజుల్లో తమ అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు.

# ఢిల్లీలో ఆఫ్ఘన్ మంత్రి ప్రెస్ మీట్ లో మహిళా

## జర్నలిస్టులపై నిషేధం... తీవ్ర విమర్శలు

**-మీడియా సమావేశానికి మహిళా జర్నలిస్టులకు ప్రవేశం నిరాకరణ**

**-కేవలం ఎంపిక చేసిన 15-16 మంది**

**జర్నలిస్టులకే అనధికారిక ఆహ్వానం**

**-సోషల్ మీడియాలో వెల్లువెత్తిన తీవ్ర విమర్శలు, వ్యతిరేకత**

**పారదర్శకతను దెబ్బతీసే చర్య అంటూ జర్నలిస్టుల ఆగ్రహం**

భారత పర్యటనలో ఉన్న ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అమీర్ ఖాన్ ముత్తాఖీ ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశం తీవ్ర వివాదాస్పదంగా మారింది. శుక్రవారం ఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబార కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి మహిళా జర్నలిస్టులను అనుమతించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ చర్యపై సోషల్ మీడియాలోనూ పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తమవుతోంది. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ముత్తాఖీ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అయితే దీనికి విస్తృతస్థాయిలో మీడియా ప్రతినిధులను ఆహ్వానించలేదు. కేవలం 15-16 మంది జర్నలిస్టులను మాత్రమే ఎంపిక చేసి పిలిచారు. ముంబైలోని ఆఫ్ఘన్ కాన్సులేట్‌కు నేతృత్వం వహిస్తున్న తాలిబన్ అధికారి ఇక్రముద్దీన్ కామిల్ స్వయంగా కొందరు జర్నలిస్టులకు ఫోన్లు చేసి ఈ సమావేశానికి అనధికారికంగా ఆహ్వానించినట్లు సమాచారం. అయితే, ఈ జాబితాలో ఒక్క మహిళా జర్నలిస్టుకు కూడా చోటు కల్పించలేదు. ఈ పర్యటనలో భాగంగా గురువారం ముత్తాఖీ భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో చర్చలు జరిపారు. ఆఫ్ఘనిస్థాన్ అభివృద్ధి, ద్వైపాక్షిక వాణిజ్యం, ప్రజా సంబంధాలు వంటి అంశాలపై వారు చర్చించారు. ఈ సందర్భంగా కాబూల్‌లోని భారత టెక్నికల్ మిషన్‌ను పూర్తిస్థాయి రాయబార కార్యాలయంగా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు భారత్ ప్రకటించింది.

దిన పత్రిక
తొలి సమయం
శనివారం11 అక్టోబర్2025

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్న బిఆర్ఎస్, బిజెపి

# కుళ్లు కుతంత్రాలను ఎండగట్టాలి

తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 10: గుడూర్ బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పత్రికాసమావేశం నిర్వహించినారు.ఇట్టి కార్యక్రమంలో గూడూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి మాట్లాడుతూ ,నిన్నటిరోజున రాష్ట్రఅత్యున్నత న్యాయస్థానంలో రాష్ట్రప్రభుత్వం బీసీ లకు కామారెడ్డి డిక్లరేషన్లో ఇచ్చిన హామీ మేరకు ,ఎన్ని ఆటంకాలు ఎదురయినా బీసీ లకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని నిబద్దతతో,దృఢసంకల్పంతో తీసుకువచ్చిన జిఓ 9ని సవాల్ చేస్తూ, రెడ్డిజాగృతి బుట్టంగారి మాధవ రెడ్డి పేరిట దొంగచాటుగా బిఆర్ఎస్ పార్టీ హైకోర్ట్ నందు పిటిషన్ దాఖలు చేసి, కుళ్ళు, కుట్రలు, కుతంత్రాలతో రిసర్వేషన్ లు బీసీలకు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని, అదే జరిగితే, రాష్టంలో బిఆర్ఎస్ కి పుట్టగతులు ఉండవనిభావించి హైకోర్టులో స్టే వచ్చేలా అడ్డుకున్నారని బిఆర్ఎస్ పార్టీ ని పూర్తిగా రాష్టంలో బొందపెడితే తప్ప వారికి బుద్ధిరాదని, వచ్చే స్థానికసంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థులని,బలపరిచిన అభ్యర్థులని ఓడించి,కర్రుకాల్చి వాతపెట్టాలని.కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీప్రభుత్వం, రాష్ట్రమునుండి ప్రాతినిధ్యంవహిస్తున్న బీజేపీ ఎం ఎల్ ఏలు, ఎంపీలు ప్రధానమంత్రి తో మాట్లాడి రాష్ట్రపతి ఆమోదం తెల్పి, 9వ షెడ్యూల్ లో చేర్పించాల్సింది పోయి, దొంగ నాటకాలు ఆడుతూ బీసీ లకు తీవ్ర అన్యాయం చేయడంలో భాగస్వామ్యులు అయ్యారని ఆరోపిస్తూ, బీసీ ప్రజలెవరు ఆందోళనకు గురికావొద్దని, మన ప్రియతమా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరునూరయినా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ తోనే స్థానిక ఎన్నికలు నిర్వహించి,



ఇచ్చినమాట నిలబెట్టుకుంటారని, మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గ్రూపులుగా విడిపోకుండా, కలిసికట్టుగా పనిచేసి అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూడూర్ మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్, మండల బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కంకటి ఉప్పలయ్య, రాష్ట్ర మైనార్టీ సెల్ యాకుబ్ పాషా, నాయకులు మాధవ పెద్ది అమరేందర్ రెడ్డి కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తండ యాకాంబ్రం, మండల సీనియర్ నాయకులు కోరే కుమారస్వామి కన్నెబోయిన వెంకన్న,వెంగంపేట మాజీ సర్పంచ్ కట్ల భవానివిష్ణు, భూపతిపేట మాజీ సర్పంచ్ ఆవుల కవితఅశోక్, చిన్నాఎల్లపురం మాజీ సర్పంచ్ ధర్మసోత్ బాలునాయక్ మాజీ వార్డు సభ్యులు, గొప గాని యాదగిరి గౌడ్ మండల మల్లేష్ యువ నాయకులు మూడు మహేష్ దారవతు రమేష్ దోమ సతీష్ గొడుగు మహేష్ బండారి యుగంధర్ భానోతు హరి వాంకుడొంతు చందు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘన్న అభయస్తం ద్వారా చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సహాయం.



తొలి సమయం, వనపర్తి, అక్టోబర్ 10 కుమ్మరి వీధి నాలుగో వార్డ్ లో చనిపోయిన కుమ్మరి సుగుర్ సాయమ్మ ఆరోగ్యం బాగాలేక చనిపోవడం జరిగింది ఇట్టి విషయాన్ని వార్డు వరకు మాజీ కౌన్సిలర్ పద్మ పరశురామ్ గారు ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మన్యం కొండ గారు కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్ గార్కి తెలియజేశారు ఆయనఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డిఅభయస్తం ద్వారా చనిపోయిన సుగురు సాయమ్మ కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బ్రహ్మాచారి చుక్క రాజు శేఖర్ రెడ్డి మండ్ల దేవన్న సుగురు శ్రీనివాసులు సుగురు శివ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా ,మురళీ నాయక్



తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 10:సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి నందు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ,వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డా, భూక్యా మురళీ నాయక్ , డిసిసి అధ్యక్షులు జన్నా రెడ్డి భరత్ చందర్ రెడ్డిఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐ.టి.ఐ కళాశాలలోని సీట్లను భర్తీ చేయుటకు దరకాస్తుకు ఆహ్వానం..



తొలి సమయం, మహబూబాబాద్ అక్టోబర్ 10:10.10.2025 నుండి 17.10.2025 వరకు https.//iti.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లోదరఖాస్తు చేసుకొనుటకు అవకాశం కల్పించినట్లు ప్రభుత్వ ఐ.టి.ఐ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.బాబు నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని 5వ ఫేసులో భర్తీ చేసే సీట్లను వాక్ ఇన్ అడ్మిషన్ ద్వారా నింపబడతాయని, కావున, అభ్యర్థులందరూ అడ్మిషన్ కొరకు ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటిఐ లలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకుకు హాజరు కాగలరని వాక్ ఇన్ అడ్మిషన్ ప్రక్రియ 13.10.2025 నుండి 17.10.2025 వరకు మాత్రమే కావున, ఎస్.ఎస్.సి పాసైన అభ్యర్థిని అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## సుజాత నగర్ టౌన్ వేపలగడ్డ రామన్న పాలెంలో విద్యుత్ అంతరాయం ప్రజలు సహకరించాలి

**సుజాతనగర్ కరెంటు ఏఈ**



సుజాతనగర్ తొలి సమయం అక్టోబర్ 10భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని కరెంట్ సబ్ స్టేషన్ ఏరియా వద్ద విద్యుత్తు కరెంటు అధిక లోడు వైర్లు మెయింటెనెన్స్ చేసే క్రమంలో విద్యుత్తు కు అంతరాయం ఏర్పడుతుందని వేపలగడ్డ రామన్నపాలెం సుజాతనగర్ టౌన్ సంబంధించిన ప్రజలు సహకరించాలని సుజాతనగర్ కరెంటు ఏఈ జి కిషన్ అన్నారు సబ్ స్టేషన్ లోని మరమ్మత్తులు మెయింటెనెన్స్ కార్యక్రమం అలాగే పక్కనే ఉన్నటువంటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల మీదుగా అధిక లోడు 11 కెవి విద్యుత్ లైను స్కూల్ భవనం పై నుండి ఉన్నటువంటి అధిక లోడు కరెంటు వైర్లను తొలగించి ప్రక్కనే ఏర్పాటుచేసిన స్తంభాల ద్వారా మరొక స్థానానికి మార్చటం జరుగుతుందని ప్రజలు ఈరోజు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ కు అంతరాయం ఉంటుందని ప్రజలు సహకరించాలని ఒక ప్రకటనలో కోరారు

# క్రీడలు యువతలో క్రమశిక్షణ,పట్టుదల లను పెంపొంది స్థాయి

**ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్**

తొలి సమయం దంతాలపల్లి అక్టోబర్ 10: హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఘనంగా ఎలైట్ క్రికెట్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రునాయక్ హాజరై ప్రారంభ మ్యాచ్ నీ బౌలింగ్ చేసి అధికారికంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రునాయక్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, జట్టు ఆత్మను పెంపొందించే ముఖ్యమైన సాధనాలు. ఎలైట్ క్రికెట్ లీగ్ వంటి పోటీలు రాష్ట్రం, దేశ స్థాయిలో కొత్త ప్రతిభను వెలికితీసేందుకు దోహదం చేస్తాయి. ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుంది" అని




పేర్కొన్నారు.అలాగే ఆయన ఆటగాళ్లకు శుభాకాంక్షలు తెలుపుతూ, క్రీడా రంగంలో తెలంగాణ యువత దేశానికి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో క్రీడా సంఘాల ప్రతినిధులు, లీగ్ నిర్వాహకులు, ఆటగాళ్లు, క్రీడాభిమానులు భారీగా పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం అమలు ప్రతి ఒక్కరి బాధ్యత





**నిబంధనల ప్రకారం టపాసుల దుకాణాలు నిర్వహించాలి**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్.**

తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 10:శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, అధ్యక్షతన దీపావళి పండుగ, సమాచార హక్కు చట్టం అమలు పై రెవెన్యూ డివిజనల్ అధికారులు, డి.ఎస్.పి తిరుపతిరావు, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్లు సంబంధిత అధికారులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వం సూచించిన ప్రకారం టపాసుల దుకాణాలను ఏర్పాటు చేయాలని, సంబంధిత దుకాణదారులకు తగిన రక్షణలు పాటిస్తూ టపాసులను జాగ్రత్తగా అమ్మకాలు కొనసాగించాలని, అమ్మకాలు జరిగే ప్రదేశంలో ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సేఫ్టీ, నిబంధనలు కచ్చితంగా పాటించాలని, అమ్మకాల కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, మున్సిపల్, రెవెన్యూ, ఫైర్ సంబంధిత విభాగాలు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు.ప్రజలు టపాసులు కాల్చే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ఆయన అన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను సేకరించి అందుకు అనుగుణంగా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు.సమాచార హక్కు చట్టం - 2005, అమలు వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి వారి విభాగాలకు చెందిన సమాచార దరఖాస్తులను త్వరితగతిన దరఖాస్తుదారులకు పారదర్శకంగా, వేగంగా సమాచారం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందని అన్నారు, రాష్ట్రవ్యాప్తంగా సమాచార వారోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని అందులో భాగంగా ఈరోజు జిల్లాలో అవగాహన కార్యక్రమం నిర్వహించి హాజరైన అధికారులతో సమాచార హక్కు చట్టం ప్రతిజ్ఞను చేశారు, ఈ కార్యక్రమంలో తొర్రూరు, మహబూబాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఎస్పి తిరుపతిరావు, డిపిఓ హరిప్రసాద్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవి రాథోడ్, మరిపెడ, తొర్రూరు, మహబూబాబాద్ కేసముద్రం, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు రాఘవరెడ్డి, స్టేషన్ హౌస్ ఫైర్ ఇన్స్పెక్టర్ మోహన్ రావు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా విద్యార్థులలో దేహదారుఢ్యం, స్నేహభావం పెంపొందుతాయి

**దంతాలపల్లి మండల అధికారి శ్రీదేవి**

తొలి సమయం దంతాలపల్లి అక్టోబర్ 10:దంతాలపల్లి మండల స్థాయి పాఠశాల ఎంపిక క్రీడోత్సవాలు అండర్14, అండర్ 17 వయస్సు కేటగిరీలో కబడ్డీ ఖో- ఖో బీ వాలీబాల్ క్రీడోత్సవాలు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లా వేణు మాధవ రెడ్డి సభా అధ్యక్షతన స్థానిక ఎంఈఓ మరియు మండల ఎస్ జి ఎఫ్ కన్వీనర్ శ్రీదేవి ముఖ్యఅతిథిగా ఈ క్రీడలను ప్రారంభించారు. ఎంఈఓ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దేహదారుద్యము మరియు స్నేహ భావం పెంపొందుతుందని శారీరక ఆరోగ్యము ఉంటేనే మానసిక ఆరోగ్యం ఉంటుందని మరియు క్రీడలలో రాష్ట్ర



మరియు అంతర్జాతీయ స్థాయిలో రాణించినట్లయితే ఉద్యోగ అవకాశాలు కూడా లభిస్తాయని అన్నారు,
ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాల నుండి సుమారు 200 మంది విద్యార్థులు క్రీడా ఎంపికలో పాల్గొన్నారు,

కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీదేవి మరియు స్టాఫ్ సెక్రెటరీ సురేందర్ గుప్తా మరియు మండల ఎస్ జి ఎఫ్ ఐ సెక్రెటరీ ఎనగండ్ల నాగిరెడ్డి ఫిజికల్ డైరెక్టర్ మరియు సాయికుమార్ పిడి వ్యాయామ ఉపాధ్యాయులు అనిల్ ,కృష్ణ మొదలగు వారు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం
శనివారం11 అక్టోబర్2025

## 29 వరోజు కు చేరిన ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్ల సమ్మె




తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 10.గత 29రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె శిబిరాలు ఇల్లందు,రొంపెడు,చెన్నంగులగడ్డ, బొజ్జాయి గూడెం, 15నంబర్ బస్తీ,కోరగుట్ట ప్రాంతాలలో తిరిగి సమ్మె శిబిరాలాను సందర్శించారు. ఈ కార్యక్రమాల లో పాల్గొన్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ లు పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ల లో పనిచేస్తున్న డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్ల తో వెట్టిచాకిరి చేయిస్తున్నాదని వాపోయారు. ఈ కార్యక్రమంలో రామ కల, లక్ష్మయ్య లక్ష్మీ నారాయణ, పద్మ,స్వరూప,రమణ, రఘు బాబు, సుబ్రమణ్యం,విజయ, విజయ భారతి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ సేవ రత్నం పురస్కారం



తొలి సమయం, పాల్వంచఅక్టోబర్, 10.ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్ )పాల్వంచ నందు హిందీ అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న డాక్టర్ టి. అరుణ కుమారి కి మహాత్మా గాంధీ సేవా రత్న పురస్కారం లభించింది.

ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రాకు చెందిన రుషి వైదిక విద్యాపీఠం వారు ఆమెకు ఈ అవార్డును అందజేశారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి దేశ సేవ, సమాజ సేవ, విద్యా సేవ, పరిశోధన, సాహిత్య రంగాలలో అత్యున్నత సేవలు చేసిన వారికి ఈ అవార్డు ప్రదానం చేయబడుతుంది. జాతీయ స్థాయిలో వందకు పైగా అభ్యర్థులు ఈ అవార్డు కోసం ప్రతిపాదనలు పంపించారు. రెండు వడపోతల అనంతరం తెలంగాణ రాష్ట్రం నుండి డాక్టర్ టి.అరుణ కుమారి ఈ అవార్డుకు ఎంపికయ్యారు. హిందీ భాషా అభ్యున్నతి కోసం, హిందీ విద్యార్థుల అభివృద్ధి కోసం మరియు హిందీ సాహిత్య- భాషా రంగాలలో ఆమె నిర్వహిస్తున్న పరిశోధనల కోసం ఆమెను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమెకు ఒక మెడల్ మరియు ప్రశంసా పత్రం అందజేయబడింది. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి. పద్మ . ఆమెను మరొకసారి కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర, విద్యార్థి బృందం తరఫున శాలువతో సన్మానించారు. గతం లో రాష్ట్రస్థాయిలో స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్న డాక్టర్ టి.అరుణ కుమారి కి ఈనాడు జాతీయస్థాయిలో ఇటువంటి అవార్డు లభించడం కళాశాలకు ఎంతో గర్వకారణం అని పలువురు ఆమెను ప్రశంసించారు.

## రాజ్యం అగ్రవర్ణాల చేతిలో ఉన్నంత కాలం, బహుజనులు బానిసలే కందుల ఆనంద్ గౌడ్ మోకు దెబ్బ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు.

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ సామాన్య కార్యకర్త.



తొలి సమయం, భద్రాద్రి కొత్తగూడెం అక్టోబర్, 10.అగ్రకులాలకు 10% రిజర్వేషన్లు ఇచ్చినప్పుడే60% కి చేరాయి రిజర్వేషన్లు.50% మించకూడదని హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పిటిషన్లు ఎందుకు.హైకోర్టు స్టే ఇవ్వడం ఎందుకు.బహుజనులకు శేత్రువు ఎవరో ఇప్పుడు తెలిసింది,బహుజనులరా మేల్కొండి. రిజర్వేషన్లు ఇచ్చినప్పుడే 60% కి చేరాయి రిజర్వేషన్లు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బిసి కులాల ప్రజలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాడానికి జీవో నెంబర్ 9ని విడుదల చేస్తే దాన్ని అడ్డుకునేందుకు 50% రిజర్వేషన్లు మించకూడదని హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో ఆధిపత్య కులాలకు చెందిన వారు ఇద్దరు పిటిషన్లు ఎందుకు వేస్తున్నారో


బిసి కులాల ప్రజలు అర్థం చేసుకోవాలి. ఈ విషయంలో బీసీలకు జరిగిన అన్యాయాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను.

## 29 వరోజు కు చేరిన ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్ల సమ్మె




తొలి సమయం, కాంచన పెల్లిబీ అక్టోబర్ , 10. గత 29 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్లు, తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని కోరుతూ చేస్తున్న సమ్మె ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ల లో పనిచేస్తున్న డైలివేజ్ ఔట్ సోర్సింగ్ వర్కర్ల తో వెట్టిచాకిరి చేయిస్తున్నాదని వాపోయారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, నాగేశ్వరరావు, ఈసం వెంకటమ్మ, సిహెచ్ దాచమ్మ, పి. అనసూర్య , ఊకే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి



తొలి సమయం దంతాలపల్లి అక్టోబర్ 10 డోర్నకల్ నియోజకవర్గ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే డా. జాటోత్ రామచందర్ నాయక్ ప్రత్యేక కృషితో, కురవి మండలం లచ్చిరాం తండాకు చెందిన మూడు మోహన్ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ. 4,50,000 మంజూరయ్యాయి.ఈ నిధికి సంబంధించిన ఎల్ఓసి ను హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా. జాటోత్ రామచందర్ నాయక్ స్వయంగా మూడు మోహన్కి అందజేశారు.ఈ సహాయంతో మూడు మోహన్ నిమ్స్ ఆసుపత్రిలో అవసరమైన చికిత్స పొందనున్నారు.పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి, అలాగే సహాయం అందజేసిన డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోత్ రామచందర్ నాయక్ స్థానిక ప్రజలు మరియు లబ్ధిదారుడి కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నిక్కి ప్రైవేట్ నర్సింగ్ హోమ్ లో సిజేరియన్ డెలివరీ ఆపరేషన్ పై ఆడిట్..

### ప్రైవేట్ హాస్పిటల్స్ లో సిజేరియన్ డెలివరీ 58శాతం నుండి 92 శాతానికి పెరుగడం గమనించాలి

### రాష్ట్రం లో సిజేరియన్ ఆపరేషన్స్ కు అదుపు లేకుండా పెరిగాయి



తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్ 10 :కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్, జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ డి రవి రాథోడ్, డాక్టర్ శశి జ్యోశ్న ప్రొఫెసర్ స్త్రీ వైద్య నిపుణురాలు గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ బృందం తో నిఖ్మ ప్రైవేట్ నర్సింగ్ హోం లో జరుగుచున్న సిజేరియన్ డెలివరీ ఆపరేషన్ల పై ఆడిట్ చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో సిజేరియన్ ఆపరేషన్ల శాతం గణనీయంగా పెరిగినట్లు నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వే %-% 4 ప్రకారం సిజేరియన్ డెలివరీ రేటు 33% గా ఉండగా, నేషనల్ ఫ్యామిలి హెల్త్ సర్వే %-% 5 ప్రకారం ఇది 60.7%కి పెరిగింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ రేటు 22% నుండి 45%కి పెరిగింది. కాగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఇది 58% నుండి 92%కి పెరిగింది.ఈ పెరుగుతున్న ధోరణి వైద్యపరమైన నిర్ణయాల నాణ్యతపై ఆందోళన కలిగిస్తోందని దీనిలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో సి సెక్షన్ ప్రసవాలు అధికం గా జరుగుతున్న తీరును మాతృ ఆరోగ్య సేవల బలోపేతం %-%గుర్తించిన లోపాలు, అవసరమైన చర్యలు %-% గర్భిణీ స్త్రీల ఏఎంసి కవరేజ్ మరియు సిజేరియన్ () డెలివరీ ప్రాక్టీసులపై ఆడిట్ తనికి చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు జారీచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ శశి జ్యోశ్న స్రీ వైద్య నిపుణురాలు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం , డాక్టర్ లక్ష్మి నారాయణ, డాక్టర్ ప్రత్యూష, డిప్యూటీ డెమో కె ప్రసాద్, కె వీ రాజు హెచ్ ఈ, అనిల్ కుమార్, లోక్య , మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావును మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ జిల్లా జిల్లా ఇన్చార్జ్ పొద్దుటూరు.

.తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 10.ఆర్యవైశ్య కార్పొరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జిగా ఎంపికైన ఇల్లందు పట్టణ ప్రముఖ వ్యాపారి ప్రొద్దుటూరు నాగేశ్వరరావు శుక్రవారం భద్రాచలంలో అక్కడ ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ను మర్యాదపూర్వకంగా కలిసి శాలవ తో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి నాగేశ్వరరావు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు నామినేటెడ్ పదవులలో అవకాశాలు కల్పించాలని కోరారు.ప్రధానంగా ఎండోమెంట్ , లో ఇతర శాఖలలో కూడా అవకాశాలు కల్పించాలని కోరారు.వినతి పత్రం సమర్పించారు. ఎమ్మెల్యే వెంకట్రావు సానుకూలంగా ఆర్యవైశ్యులకు తగిన అవకాశాలు కల్పిస్తారని అన్నారు. ఆయన వెంట ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ మాజీ ప్రధాన కార్యదర్శి బండారు కృష్ణయ్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులు చార గుండ్ల శ్రీనివాస్ , ఉడతా నగేష్, రేపక హరి పాల్గొన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఇన్చార్జి కావడంతో జిల్లాలోని ఐదుగురు ఎమ్మెల్యేలను కలిసి వారి సహకారంతో ఆర్యవైశ్యుల ఉన్నతికి పాటుపడతానని నాగేశ్వరావు అన్నారు. ఇప్పటికే ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను, భద్రాచలం ఎమ్మెల్యే ఎల్లం వెంకట్రావును కలిశానని త్వరలో మిగిలిన ఎమ్మెల్యేలతో పాటు ప్రముఖులను కలుస్తానని నాగేశ్వరరావు తెలిపారు.



# బి సీ రిజర్వేషన్ సాధ్యం కాదని తెలిసి, హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బి సీ లను వంచన చేస్తుంది-దిండిగాల రాజేందర్.

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 10. దిండిగాల రాజేందర్ ఆఫీస్ లో జరిగిన సమావేశం లో దిండిగాల రాజేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యుల్ లో చేర్చి తమిళనాడు తరహాలో చట్టం చేస్తే తప్ప బి సి రిజర్వేషన్ సాధ్యం కాదని తెలిసి కూడా బి సి రిజర్వేషన్ మీద డ్రామాలు చేసి, హామీలిచ్చిన కాంగ్రెస్ పార్టీ బి సి లను వంచన చేస్తుందనీ. అరవై సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బి సి లను పట్టించుకోని పార్టీ ఇప్పుడు బి సి ల మీద మొసలి కన్నీరు కారుస్తుంది. ఎన్నికలు ఎలాగైనా నిర్వహిస్తాం అవసరమైతే పార్టీ పరంగా రిజర్వేషన్ తో ముందుకు వెళతామని ప్రగల్భాలు పలికిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడెందుకు వెనకకు తగ్గారో చెప్పాలనీ, వానకాల సమావేశాలలో పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బి సి ల గురించి ఒక్క మాట కూడా మాట్లాడక పోవటం వారి చిత్తశు ద్ధిని తెలియజేస్తుందినీ. రిజర్వేషన్ అమలుకోసం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కానీ, ముఖ్యమంత్రి కానీ ప్రధాన మంత్రిని కనీసం కలిసి మాట్లాడని వీరు బి సి రిజర్వేషన్ తెస్తామని



చెప్పడం దయ్యాలు వేదాలు వర్ణించినట్లు ఉంది. ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజావ్యతిరేకతను మూటగట్టుకొని ప్రజా ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని స్థానికి సంస్థల ఎన్నికలు వాయిదాలు వేస్తూ కాలం వెళ్ళబుచ్చడానికి బి సి డ్రామా ఆడుతుంది. అఖిల పక్షం ద్వారా కేంద్ర ప్రభుత్వ మంత్రులను ప్రధానిని కలుద్దామన్న బి ఆర్ ఎస్ సూచనలను పక్కన పెట్టీ కేవల ప్రచారం కోసం మాత్రమే బి సి రిజర్వేషన్ ను వాడుకుంటున్నారు. అంత ప్రేముంటే మంత్రి మండలిలో 42 శాతం బి సి రిజర్వేషన్ అమలు చేసి చూపించాలని సవాలు చేశారు.. హై కోర్ట్ మొట్టికాయలు వేసేదాకా ఎన్నికల హూడావిడి చేసి ఎన్నికలు వాయిదా వేయగానే సంబరపడుతున్న కాంగ్రెస్ నాయకుల చిత్తశు ద్ధిని బి సి కులాలు గమనిస్తూనే ఉన్నాయనీ, బీజేపీ నాయకులు కూడా చట్టం చేసే అధికారం ఉన్నా స్వయంగా ప్రధాని బి సి కులానికి చెందినవాడై ఉన్నా బి సి లకు న్యాయం చేయలేని పార్టీ ఇక్కడ బి. సి. ల పట్ల సానుభూతి తెలపటం కేవలం రాజకీయాలకోసమే ననీ విమర్శించారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎస్ .రంగనాథ్, టి బి జి కె ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ, అబ్దుల్ నబీ, పట్టణ ఉపాధ్యక్షులు,మొహమ్మద్ జబ్బర్, పార్టీ సీనియర్ నాయకులు, లలిత్ కుమార్ పాసి,కడకంచి వీరస్వామి, పరిక పల్లి రవి, మునిగంటి శివ పాల్గొన్నారు.బి సీ రిజర్వేషన్ సాధ్యం కాదని తెలిసి, హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ బి సీ లను వంచన చేస్తుంది

## అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవం. ఇల్లందు మండల సేవ అధికార సంస్థ వారి ఆధ్వర్యంలోముఖ్య అతిథిగా జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.

తొలి సమయం, ఇల్లందుఅక్టోబర్, 10.మానసిక అనారోగ్య వ్యక్తులపై ఉదారత స్వభావం కలిగి ఉండాలి. జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి. ఇల్లందు శుక్రవారం స్థానిక మిషన్ స్కూల్ వద్ద గిరిజన బాలికల వసతి గృహం నందు అంతర్జాతీయ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో న్యాయచైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ మానసిక రోగులపట్ల ఉదారత స్వభావం కలిగి ఉండాలని, సేవా భావంతో కలిగి ఉండాలని, సంఘంలో గాని, కుటుంబంలో గానీ, విద్యార్థిని విద్యార్థుల్లో గాని, ఇలాంటి వ్యక్తులు ఉన్నట్లయితే వారికి సాయం అందించాలని, ఇలాంటి వ్యక్తులు మీకు కనబడునట్లయితే వీలైతే సహాయం అందించాలన్నారు, లేదా వారి సంరక్షణ కొరకు టోల్ ఫ్రీ నెంబర్(14416) ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే సంబంధించిన అధికారులు వచ్చి వారిని సంరక్షణ కేంద్రానికి తీసుకువెళ్లి వారి యొక్క బాగోగులు




చూసుకుంటారని ఈ సందర్భంగా తెలిపారు. ముఖ్యంగా విద్యార్థిని ,విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా శారీరక వ్యాయామాలు, క్రీడా కార్యక్రమాలు అలవర్చుకోవాలని,మానసికంగా దృఢంగా ఉంటారని విద్యార్థినులకు గేమ్స్ కిట్ ని అందజేసి పోటీ పరీక్షల్లో విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్ ,హాస్టల్ వార్డెన్ జ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దిన పత్రిక
తొలి సమయం



# తమిళనాట.. తెలుగు రుచుల ఊట





పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది.
పక్కపక్కనే ఉన్నా రెండు బావుల్లోని నీళ్ల రుచులు వేరువేరుగా ఉంటాయి. ఇరుగుపొరుగే అయినా తమిళ వంటలకు, తెలుగు విందులకు ఎంతో తేడా. ద్రవిడ దేశపు సాంబారు ఇడ్లీ ఎంత నచ్చినా, రోజూ తింటే బోరే. మామిడికాయ తొక్కు మీదా, కారం పొడులూ, కజ్జికాయల మీదా ప్రాణం లాగుతూనే ఉంటుంది. చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లకు ఆ లోటు ఏమాత్రం తెలియకుండా చేస్తున్నారు 'ఆంధ్రా డెలికసీ' యజమాని సౌజన్య ధనాల. తమ తెలుగు రుచుల విశేషాల్ని 'జిందగీ'తో పంచుకున్నారిలా తరాల క్రితమే చెన్నైలో స్థిరపడిన తెలుగువాళ్లం మేం. మా వారిది కర్నూలు జిల్లా బనగానపల్లె. ఆయన ఇక్కడే ఐటీలో ఉద్యోగం చేస్తారు. నిల్వ పచ్చళ్లు పెట్టడంలో, పొడులు చేయడంలో చేయితిరిగిన మనిషి మా అత్తగారు. మా కోసం రకరకాల పదార్థాలు చేసి పంపేవారు. వాటిని మేం తినడమే కాదు, చుట్టుపక్కల వాళ్లకూ పంచేవాళ్లం. వాళ్లంతా ఆ రుచిని ఎంతగానో మెచ్చుకునేవారు. నేను న్యూజిలాండ్‌లో ఎంబీఏ చేశాను. గతంలో ఓ ఐటీ కంపెనీ హెచ్ఆర్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసేదాన్ని. పని ఒత్తిళ్లు, వృత్తి పట్ల అసంతృప్తి కారణంగా.. రెండేళ్లకన్నా ఎక్కువ కాలం కొనసాగలేక పోయాను. ఉద్యోగానికి స్వస్తి పలికాను. తొలినుంచీ నాకు సొంతంగా వ్యాపారం చేయాలని ఉండేది. దాంతో మా అత్తగారు పంపే పచ్చళ్లు, పొడులు, పిండివంటలను ఓ బ్రాండ్ కింద అమ్మితే ఎలా ఉంటుంది? అనిపించింది. ఆయనకూ ఐడియా నచ్చడంతో అత్తగారితో మాట్లాడాం. ఆవిడ కూడా ఉత్సాహం చూపారు. అలా, 2017లో 'ఆంధ్రా డెలికసీ' ప్రారంభించాం.

మంచి ఆదరణ

నలుగురికీ తెలిసేలా ఒక బ్రాండ్ సృష్టించడంలోనే ఏ వ్యాపార విజయమైనా దాగి ఉంటుంది. అందుకే తొలి రోజుల్లో ఎక్కడ ఎగ్జిబిషన్ జరిగినా మా ఉత్పత్తులతో వెళ్లేవాళ్లం. సింగపూర్ వరకూ తీసుకెళ్లాం. ఇంకా కావాలంటే ఆన్‌లైన్ ఆర్డర్ పెట్టుకోవచ్చని చెప్పేవాళ్లం. అయితే, దీనివల్ల పదార్థాలు బాగా వృథా అయ్యేవి. ఒకసారి పాతిక కేజీల దాకా పచ్చడి మిగిలిపోయింది. అనాథా శ్రమంలో ఇచ్చాం. తర్వాత నుంచి ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లాంటి వేదికల ద్వారా ప్రకటనలు చేశాం. ఆ ప్రచారం విజయవంతమైంది. మా సంస్థ ద్వారా ఆవకాయ, గోంగూర, ఉసిరికాయ పచ్చళ్లతో పాటు.. పప్పుల పొడి, నల్లకారం, గవ్వలు, పూత రేకులు, హల్వా లాంటివి అమ్ముతున్నాం. వెబ్‌సైట్‌లో వీటి వివరాలు ఉన్నాయి. అవి కాకుండా వంకాయ, చిక్కుడుకాయ, క్యాలీ ఫ్లవర్ తదితర కూరగాయలతోనూ నిల్వ పచ్చళ్లు పెడతాం. నెలకు కనీసం పాతిక కిలోల పచ్చళ్లు విక్రయిస్తాం. అన్నీ కలిపి లక్షా లక్షన్నర దాకా అమ్మకాలు జరుగుతాయి. కృష్ణాష్టమి, దసరా, దీపావళిలాంటి పండుగలప్పుడు విభిన్న రకాల స్వీట్ల కలగలుపుగా మేం అందించే స్పెషల్ ప్యాక్‌లు చాలా మందికి నచ్చుతున్నాయి. అమెరికా, దుబాయ్, సౌతాఫ్రికాలాంటి చాలా దేశాలకూ పార్సిల్స్ పంపుతున్నాం. ప్రస్తుతం ఉన్న మా స్టోర్‌ను మరింత పెద్దది చేసి సాయంత్రాలు పునుగులు, మిర్చీబజ్జీ, ఉగ్గాణి లాంటివి అమ్మాలనుకుంటున్నాం. చెన్నపట్నం ప్రజలకు మరిన్ని తెలుగు రుచులను అందించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. 'మీ మిఠాయిలు రుచి చేసిన ప్రతిసారీ సొంతూరికి వెళ్లిన భావన కలుగుతుంది' అంటుంటారు చాలామంది.

# అందరి కోసం.. ఓ యంగ్ సైంటిస్ట్!




ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే..
ఉస్మానియా క్యాంపస్ నుంచి ఆడియాలజీలో పీజీ చేసిందో అమ్మాయి. గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లో రీసెర్చ్ చేసే అవకాశమూ దక్కించుకుంది. ఆ అనుభవాన్ని నిరుపేదలసేవకు ఉపయోగిస్తున్నది. అంతేకాదు, డిస్‌ఫేజియా అనే వ్యాధి మీద పరిశోధనచేస్తూనే.. హైదరాబాద్‌లోనివైద్య విద్యార్థులకు తాను తెలుసుకున్న విషయాలను బోధిస్తున్నది. ఆ సేవలకు గానుఇటీవల ఢిల్లీ ప్రభుత్వ పెద్దల చేతుల మీదుగా యంగ్ సైంటిస్ట్ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ కర్పూరం గోవతి నిఖిల తన ప్రయాణాన్ని 'జిందగీ'తో పంచుకున్నదిలా%ా %ఆడపిల్లలను గౌరవంగా చూసే వృత్తిలోనే స్థిరపడాలని చిన్నప్పటి నుంచీ ఉండేది. అంతటి గౌరవం వైద్యులకే దక్కుతుంది. డాక్టరు కనిపిస్తే జనం చేతులెత్తి మొక్కుతారు. మా తాతయ్య కూడా 'నువ్వు డాక్టర్ కావాలి. నేను నీకు తలుపు తీయాలి%ా%' అని ఎప్పుడూ చెప్పేవారు. డాక్టర్ అయితే లేనివాళ్లకు సాయపడవచ్చనీ అనేవారు. అలా నా మనసులో వైద్యవృత్తి మీద గొప్ప భావన ఏర్పడింది. అయితే, ఎంబీబీఎస్ చదవడం కష్టమని నా తల్లిదండ్రుల అభిప్రాయం. నాకేమో మెడికల్ ఫీల్డ్‌కు రావాలని కోరిక. అందుకే, ఎలాగోలా ఇంట్లో వాళ్లను ఒప్పించి ఉస్మానియా యూనివర్సిటీలో ఆడియాలజీ కోర్సులో చేరాను. అక్కడే పీజీ కూడా పూర్తి చేశాను. వెంటనే, మేదాంత హాస్పిటల్స్ నుంచి ఫోన్ వచ్చింది. మన దేశంలో ఎయిమ్స్ తర్వాత అంతపెద్ద దవాఖాన అదే. ఉద్యోగమే కాదు, రీసెర్చ్ చేసేందుకు కూడా ఎన్నో అవకాశాలు ఉంటాయి. కానీ అది ఢిల్లీ సమీపంలోని గురుగ్రామ్‌లో ఉంది. అంత దూరమంటే ఇంట్లో ఒప్పుకోరని భయం. అందుకే, ఢిల్లీ చూద్దామన్నట్టు అమ్మమ్మను తీసుకొని వెళ్లాను. అక్కడికి వెళ్లాక ఆ వాతావరణం నాకెంతో నచ్చింది. దాంతో, అమ్మానాన్నలను ఒప్పించి చేరిపోయాను.

ఆరువేల మందికి సేవ..

మేదాంత నా కెరీర్‌ను మలుపు తిప్పింది. రకరకాల సమస్యలతో పేషెంట్లు వచ్చేవారు. ముక్కులో నుంచి ఆహార పైపులు వేసుకున్న వాళ్లూ కనిపించేవారు. వాళ్లలో చాలామంది డిస్‌ఫేజియా అనే సమస్యతో బాధపడుతున్నారని అక్కడికి వెళ్లాకే తెలిసింది. డిస్‌ఫేజియా అంటే మింగడంలో ఇబ్బంది. నరాల సమస్యలు ఉన్నవాళ్లు, హృద్రోగులు, క్యాన్సర్ పేషెంట్లు%ా% ఇలా చాలా మంది ఈ సమస్యను ఎదుర్కొంటారు. ఇలాంటి ఇబ్బందినే తన చివరి దశలో తాతయ్య కూడా అనుభవించారు. పక్షవాతం వచ్చాక ఆహారాన్ని మింగలేకపోయేవారు. ఇలాగే పైపు వేయాల్సి వచ్చింది. మేదాంతలోనూ అలాంటి వాళ్లు కనిపించేసరికి సమస్య మూలాలు తెలుసుకోవాలనే ఆత్రుత పెరిగింది. సంబంధిత కోర్సు చేశాను. తాతయ్యలాంటి చాలా మందికి సేవ చేసే అవకాశం వచ్చింది. ఆ బాధ్యతలకు న్యాయం చేస్తూనే.. డిస్‌ఫేజియాకు సంబంధించి 35 దాకా పరిశోధన పత్రాలు సమర్పించాను. అవన్నీ వివిధ వైద్య పత్రికల్లో ప్రచురితమయ్యాయి. ఈ రీసెర్చ్ చేసే క్రమంలో పరిచయాలూ పెరిగాయి. వాటిని సమర్థంగా ఉపయోగించుకుని నలుగురికీ సాయం చేయాలనే ఆశయంతో గోవతి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఏర్పాటు చేశాను. కొవిడ్ సమయంలో ఎన్నో ఆసుపత్రులకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లు అందించాను. నాన్న సికింద్రాబాద్ సీతాఫల్‌మండిలో రేషన్ డీలర్ కావడంతో, ఆ సర్కిల్ మొత్తంలోని డీలర్లకు కొవిడ్ కిట్స్ అందించాను. మిత్రుల సాయంతో వంద దాకా ఉచిత కంటి ఆపరేషన్లు చేయించాను. గుండె, మోకాళ్ల చికిత్సలకు, ప్లాస్టిక్ సర్జరీలకు సాయం చేశాను. మా నాన్న దగ్గరికి వచ్చేవాళ్లంతా పేదలు కాబట్టి, వాళ్ల అవసరాలను బట్టి రకరకాల హెల్త్ క్యాంపులు నిర్వహిస్తాను. మొత్తంగా నా ఫౌండేషన్ ద్వారా ఇప్పటికి ఆరువేల మందికి పైగా సేవలందించాను.

అదే నా ఆశ సెలవులకు ఇంటికొచ్చిన ప్రతిసారీ నేను మేదాంతలో నేర్చుకున్న వివిధ అంశాలను హైదరాబాద్‌లోని మెడికల్ స్టూడెంట్స్‌కు బోధిస్తుంటాను. ఉస్మానియా కాలేజీ, హెలెన్ కెల్లర్, స్వీకార్ ఉపకార్, ఏవైజేఎన్ఐహెచ్‌హెచ్‌లాంటి ఇన్‌స్టిట్యూట్స్ ఇందులో ఉన్నాయి. డిస్‌ఫేజియా చికిత్సలో ఏ వైపు నుంచి ఏ అవసరం ఉన్నా ఫోన్‌లో అందుబాటులో ఉంటాను. నాదైన రంగంలో ప్రతిభ కనబరిచినందుకు యంగెస్ట్ రీసెర్చర్ ఇన్ డిస్‌ఫేజియాగా ఇన్‌ఫ్లుయెన్సర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాకు చోటు దక్కింది. ఢిల్లీకి చెందిన ఎన్జీవోలు ఇచ్చే భారత గౌరవ రత్న అవార్డు, యంగ్ సైంటిస్ట్ అవార్డు సహా చాలా పురస్కారాలు అందుకున్నాను. మన రాష్ట్రంలో డిస్‌ఫేజియాకు సంబంధించి ఒక ప్రభుత్వ విభాగం పెడితే.. దాని ద్వారా రోగులకు సేవలందించాలని నా ఆశ. దానివల్ల మరింత మందికి నా పరిశోధన ఫలితాలు అందుతాయి. అదే కనుక సాధ్య మైతే, నాకు దక్కిన అతి పెద్ద పురస్కారంగా దాన్ని భావిస్తాను. అంతకు మించినఆత్మసంతృప్తి ఉండదు.




# సౌరశక్తి విజేత సూర్యుడు



మనకు వెలుగుతోపాటు శక్తిని ఇస్తున్నాడు. వెలుగు ఎటుంటే అటు తిరిగే పొద్దుతిరుగుడు పువ్వులాఅవకాశాల వైపు అడుగులేస్తూ సౌరశక్తితో స్వయం ఉపాధికి బాటలు వేసుకున్నది విజేతా రెడ్డి. ఓూర్యుడు మనకు వెలుగుతోపాటు శక్తిని ఇస్తున్నాడు. వెలుగు ఎటుంటే అటు తిరిగే పొద్దుతిరుగుడు పువ్వులాఅవకాశాల వైపు అడుగులేస్తూ సౌరశక్తితో స్వయం ఉపాధికి బాటలు వేసుకున్నది విజేతా రెడ్డి. పెళ్లి కారణంగాఇంటర్మీడియట్ మధ్యలోనే ఆగిన చదువును కొనసాగిస్తూనే.. వ్యాపారంలో అడుగుపెట్టింది. 'బ్రైట్ సొల్యూషన్స్'తో సంప్రదాయ విద్యుత్తుకు ప్రత్యామ్నాయం చూపిస్తున్నది. ఆ సౌర వెలుగుల ప్రస్థానం ఆమె మాటల్లోనే..
నాకంటూ ఓ గుర్తింపు కావాలని.. నాదైన భవిష్యత్ ఉండాలని ఈ రంగాన్ని ఎంచుకున్నా. నాకు సోలార్ పవర్ గుర్తింపునిచ్చింది. ఒక ప్రయత్నంలో విఫలమైతే.. ఇంకో పనిలోకి మారిపోకుండా అక్కడే మళ్లీ మళ్లీ ప్రయత్నించాలి. ప్రతి ప్రయత్నంలో కొత్తపాఠం నేర్చుకుంటే తప్పక సక్సెస్ అవుతాం. అదే నా విజయ రహస్యం. ప్రతిరోజూ కొత్తగా తీర్చిదిద్దుకుంటూ నన్ను నేను మార్చుకున్నా. నేను హైదరాబాద్‌లో ఉంటూ పిల్లల చదువు, సోలార్ వ్యాపారం చూసుకుంటున్నాను. నాలాగే మా ఆయన కూడా ఊళ్లో తనకు ఇష్టమైన వ్యవసాయం చేస్తున్నారు. నా భర్త కుడుముల శేఖర్ రెడ్డి వల్లే నేను ఈ స్థాయిలో ఉన్నాను.
నేను వ్యవసాయ కుటుంబంలో పుట్టాను. ఇంటర్మీడియట్ పరీక్షలకు ముందే పెళ్లి పీటలెక్కాను. చదువు మధ్యలోనే ఆగిపోయింది. అత్తగారిదీ వ్యవసాయ కుటుంబమే. నాకు సేద్యం పట్ల ఆసక్తి లేదు. ఇంకా చదవాలనిపించింది. కానీ కుటుంబ బాధ్యతల వల్ల సాధ్యం కాలేదు. నా కొడుకు కొంచెం పెద్దవాడైన తర్వాత చదువు మీద ఆసక్తి పెరిగింది. డిస్టెన్స్‌లో బీఏ చేశాను. కాలేజీకి వెళ్లి ఎంఏ ఎకనామిక్స్ చదివాను. తర్వాత బీఎడ్, ఎమ్మెస్సీ సైకాలజీ కూడా పూర్తి చేశాను. నేను ఎంఏ చదివిన కళాశాలలోనే కొంతకాలం గెస్ట్ లెక్చరర్‌గా పని చేశాను.

**బడి కోసం..**

బీఎడ్ చదివాను కాబట్టి విద్యార్థికి ఎలాంటి చదువులు అవసరమో నాకు తెలుసు. కానీ, అలాంటి చదువు చెప్పే స్కూళ్లు మా కల్వకుర్తి చుట్టుపక్కల లేవు. నేను మంచి బడి కోసం వెదకడం మొదలుపెట్టాను. మొత్తానికి, హైదరాబాద్ దగ్గర్లో ఉన్న ఓ స్కూల్లో మా వాడిని చేర్పించి, హాస్టల్‌లో ఉంచాను. అలా మూడేండ్లు గడిచాయి. పిల్లలు తల్లిదండ్రుల పర్యవేక్షణలో పెరిగితేనే మంచిగా ఉంటారని చదివాను. బిడ్డను నా చేతుల మీదుగా పెంచలేకపోతున్నందుకు బాధగా అనిపించింది. నాతోనే వాడూ ఉండాలని హైదరాబాద్ వచ్చాను. బాబు చదువు చూసుకుంటూ ఇక్కడే ఉన్నాను. ఊళ్లో ఉంటూ మా ఆయన వ్యవసాయం చేస్తున్నారు.

**భవిత వైపుగా..**

హైదరాబాద్ వచ్చేనాటికి నాకంటూ ఓ లక్ష్యం ఉంది. జ్యూట్ బ్యాగుల తయారీ లేదా సోలార్ ఎనర్జీ వ్యాపారం చేయాలనే ఆలోచనలో ఉన్నాను. ఈ రెండిటిలో ఏదో ఒకటి నా టార్గెట్. వ్యాపారం కంటే ముందు మార్కెట్ గురించి తెలుసుకోవాలనుకున్నాను. మొదట మా అబ్బాయి చదివే స్కూల్‌లోనే ఉద్యోగంలో చేరాను. అడ్మిషన్లు చూసేదాన్ని. పేరెంట్స్‌కి, మేనేజ్‌మెంట్‌కి మధ్య కోఆర్డినేటర్‌గా వ్యవహరించేదాన్ని.
ఏడాది తర్వాత ఆ ఉద్యోగం మానేశాను. ఐటీసీలో సీఎస్ఆర్ విభాగంలో చేరాను. పాఠశాల పిల్లలకు స్వచ్ఛ భారత్ గురించి అవగాహన కల్పించడం, ఘన వ్యర్థాలను వేరు చేయడం ఎలాగో నేర్పించడం నా పనులు. కొన్నాళ్ల తర్వాత ఆ ఉద్యోగం కూడా మానేశాను. హైదరాబాద్‌లో ప్రైవేట్ సెక్టార్‌ను పూర్తిగా స్టడీ చేశాను. ఆ రోజుల్లోనే.. మా పొలం పక్కనే సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి ఆ పవర్‌ను పవర్ గ్రిడ్‌కి అమ్మేవాళ్లు. అది చూసిన తర్వాత సోలార్ పవర్ పట్ల మరింత ఆసక్తి కలిగింది. 'ఇదే నా భవిష్యత్' అని నిర్ణయించుకున్నాను.

అంత సులభం కాదు

సోలార్ విద్యుత్‌కు సంబంధించిన సాంకేతిక విషయాలు ఇంటర్నెట్‌లో తెలుసుకున్నాను. జనం అవసరాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకున్నాను. మార్కెట్‌లో పరిస్థితులు అధ్యయనం చేశాను. ఆ తర్వాతే 'బ్రైట్ సొల్యూషన్స్' ప్రారంభించాను. సోలార్ పవర్‌కు భవిష్యత్ ఉందని అంగీకరించేవారే కానీ, ఒక్కరంటే ఒక్కరు కూడా అవకాశం ఇచ్చేవారు కాదు. అయినా నేను ఆగిపోలేదు. మూడు నెలలు ప్రయత్నిం చాను. ఏదో ఎన్‌జీవో అటవీ ప్రాంతంలో ఒక భవనాన్ని నిర్మించింది. దానికి సోలార్ విద్యుత్ మేలని చెప్పాను. దీనివల్ల వైరింగ్ కష్టాలు తప్పుతాయి. ఆర్థికంగా భారం తగ్గుతుంది. కరెంటు బిల్లు ఉండదు.
కేవలం నా మాటలు నమ్మి ఆ ప్రాజెక్ట్ ఇచ్చారు. మంచి క్వాలిటీతో అనుకున్న సమయానికి సోలార్ విద్యుత్ సదుపాయం కల్పించాం. వాళ్లు చాలా సంతోషించారు. ఆ అవకాశం ఇచ్చినవాళ్లే అభిమానంతో ఒక కన్‌స్ట్రక్షన్ కంపెనీకి సిఫారసు చేశారు.

# యువతుల మనసు దోచుకుంటున్న ఫేస్ జువెలరీ..



ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత. ముఖానికి నగ అందాన్ని తెచ్చిపెడుతుంది. నగల డిజైన్లలో ముఖాకృతి కూడా అందంగానే కనిపిస్తుంది అని చాటుతున్నాయి ఉమెన్ ఫేస్ ఇయర్ రింగ్స్, లాకెట్స్. చెవి పోగులు, పెండెంట్లలో వివిధ ముఖాకృతులు ఇమిడిపోవడం ఇందులోని ప్రత్యేకత.నగుమోము చూడాలంటే కాలేజీ గేటు ముందు కాసేపు నిలబడితే చాలు. అదే నగమోము చూడాలంటే ఫ్యాషన్ దారుల్లో వెళ్లాల్సిందే. అప్పుడే, అటుగా నడిచే ఫ్యాషన్ ట్రెండ్ల గురించి తెలుస్తుంది. కొత్తదనం ఏమిటన్నది బ్లాక్ బోర్డు మీద చెప్పినంత చక్కగా బోధపడుతుంది. అందులోనూ సాఫ్ట్‌వేర్‌లా ఫ్యాషన్ కూడా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుందాయె! అందుకే, కాస్త ఫ్యాషన్ టేస్ట్ ఉన్నవాళ్లకు ఈ ఫేస్ జువెలరీ గురించి తెలిసే ఉంటుంది! సాధారణ డిజైన్లకు భిన్నంగా ఫంకీగా కనిపిస్తాయివి. జీన్స్, టీషర్ట్‌తో పాటు కుర్తీల మీదికీ నప్పుతాయి. ప్లాస్టిక్, సిరామిక్, క్లేలాంటి వాటితో పాటు బంగారం, వెండి తదితర ఖరీదైన లోహాలతోనూ ఈ జువెలరీ తయారు చేస్తున్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS H-NO 1-6-155/43/45/4
NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101